# రాజీవ్ విద్యామిషన్, ఆంధ్రప్రదేశ్
# మాదిరి మదింపు పత్రం
# యూనిట్ పరీక్ష

సమయం : 50 ని॥

విద్యార్థి పేరు : ......................
విషయం : తెలుగు

రోల్ నెంబర్ : ........................
తరగతి : 8వ తరగతి

| విద్యాప్రమాణం | వి.ప్ర- I | వి.ప్ర- II | వి.ప్ర- III | వి.ప్ర- IV | వి.ప్ర- V | వి.ప్ర- VI | వి.ప్ర- VII | మొత్తం గ్రేడు |
|---|---|---|---|---|---|---|---|---|
| గ్రేడు | | | | | | | | |

---

## I. కవల పిల్లలు పాఠ్యాంశంలోని ఒకటవ పేరా విని కింది ప్రశ్నలకు సమాధానాలు చెప్పండి.

1. రాణి సంతానం కోసం ఏం చేసింది?
2. నీవు గుడికి వెళ్ళినప్పుడు! దేవున్ని ఏం కోరుకుంటావు?
3. రాజ్యాన్ని పాలించడానికి! ఏముండాలి! అది ఎలా వస్తుంది?

## II. కింది పద్యాన్ని చదివి భావాన్ని సొంత మాటల్లో రాయండి.

విద్యనిగూఢ గుప్తమగు విత్తము, రూపము పూరుషాళికిన్
విద్య యశస్సు, భోగకరి, విద్యగురుండు విదేశబంధుడున్
విద్య విశిష్ట దైవతము, విద్యకు సాటి ధనంబులేదిలన్
విద్య నృపాల పూజితము, విద్య నెఱుంగనివాడు మర్త్యుడే

## III కింది ప్రశ్నలకు ఆలోచించి సమాధానాలు రాయండి.

1. సంజీవిని ఇస్తూ దుర్గాదేవి గర్గునితో ఏమన్నది?
2. బ్రెయిలీ లిపి నేడు అంధులకు ఏ విధంగా ఉపయోగపడుతోందో రాయండి.
3. మతిహీనుడు పాఠ్య సారాంశం ద్వారా మీరేం గ్రహించారో సొంత మాటల్లో రాయండి.

## IV కింది ప్రశ్నలకు అడిగిన విధంగా సమాధానాలు రాయండి.

1. కింది పదాలను ఒకే వాక్యంలో వచ్చేటట్లు రాయండి.

   1. విద్య....      2. సంపద ....

2. కింది పదాన్ని చదవండి దానికి అదే అర్థం వచ్చే పదాన్ని తెలిపి సొంత వాక్యం రాయండి.

   1. “మక్కువ”

3. కింది వాక్యంలో గీతగీసిన పదానికి అదే అర్థం వచ్చే పదాలు రాయండి.

   “ధరణి” పై కాలుష్యం పెరిగి పోయింది.

**V కవల పిల్లల పాఠంలో “పూటకూళ్ళ పెద్దమ్మ” రాజు పెద్ద కుమారుడు మధ్య జరిగిన సంఘటనను సంభాషణల రూపంలో రాయండి.**

**VI. పని చేసే వారి స్వభావాన్ని బట్టి కవి - నీచులు - మధ్యములు - ధీరులు అని చెప్పాడు కదా! దీనిపై నీ అభిప్రాయం ఏమిటి?**

**VII. కింది వానికి అడిగిన విధంగా సమాధానాలు రాయండి.**

1. దేవ + ఇంద్రుడు (పదాన్ని కలిపి రాయండి. సంధి కార్యం తెల్పండి.) =
2. అన్నదమ్ములు (ఈ పదానికి విగ్రహ వాక్యం రాసి ఏ సమాసమో తెలపండి.) =
3. “కరం” అనే పదానికి నానార్థలు రాసి, ఒక అర్థానికి సొంత వాక్యాన్ని రాయండి.